
# పాడు సంఘం

— రచన: వై. వి. రావు

సంఘం...! యిదా సంఘం! పాడు సంఘం. యీ సంఘాన్ని జడిసేవాడు మానవుడు కాదంటాను. దీన్ని యెదుర్కొని నడిచినవాడే మగధీరుడు. ఏం? ఎప్పుడైనా నీవు లేమిలో వున్నప్పుడు యీసంఘం పట్టెడన్నం పెట్టిందా? లేదుకదూ!—మరెందుకు యీ సంఘానికి జడియడం ' నీవు ఓ స్త్రీతో మాట్లాడుతున్నప్పుడు యీ సంఘపెద్దలు చూచి గుసగుసలు ఆడ్తారా లేదా? ఆఖరుకు ఆమె నీసోదరియైనా అంతేకదూ! పెద్దింటివాళ్ల అమ్మాయి పరాయివాడితో లేచిపోయినప్పటికీ తప్పుపట్టదు యీ గ్రుడ్డి సంఘం. అదే లేనివాళ్ళ యింట్లో జరిగితే వెంటనే కండ్లెర్ర జేస్తుంది. కులంనుంచి బహిష్కరిస్తారు. వాళ్లను ఆవూరిలో వుండడానికి వీలులేదంటుంది. ఆఖరుకు చెట్టునీడనైనా వుండనివ్వదు. ఇదే కొన్ని జాతులలో సంఘానికి కొంత పైకమిచ్చి మత్స్యమాంసాదులు తెగ మేపితే మళ్ళీ కులంలో కలియడమట. ఇట్లాంటిదా సంఘం! భర్త చనిపోగానే ఆ స్త్రీను బానిసగాచేసి బోడమ్మగా తయారుచేస్తారు. ఏం! 16 ఏండ్ల యువతిని 60 ఏండ్ల వృద్ధునికి అంటగడుతున్నప్పుడు యీ సంఘాని కళ్ళేమయ్యాయి? సంఘం...! ఓ స్త్రీ జోడు లేనుకుంటే తప్పు పడుతుంది. ముఖ్యంగా అమ్మలక్కలు దవడలు నొక్కుకుంటారు. ఏం? ఎందుకు నొక్కుకోవాలీఅంట. తనుమాత్రం మనిషి కాదూ? తనకుమాత్రం హృదయం లేదూ! తనకుమాత్రం కోర్కెలుండవు? సంఘం! పచ్చగావున్నా చూడలేదు. కుళ్లుగావున్నా చూడలేదు. మన సంగతి వీళ్ళకెందుకు? మనమెలాపోతే వీళ్లకెందుకు? వీరేం ఆదుస్తారా? తీరుస్తారా? తీర్చగలిగి కూడా తీర్చరుకదా యీ సంఘం. ఇదా సంఘం? పాడుసంఘం?


## మదనకామేశ్వర లేహ్యము




బలవర్ధకమయినది. మేహము నికాక, నిస్సత్తువ, శుక్లనష్టము, అతిమూత్రము, మొదలగు వాటిని హరించి, మిక్కిలి బలమును, వీర్యవృద్ధిని, భోగశక్తిని కలిగించుటలో అప్రతిహతమయినది.

2 డబ్బీలు చాలును.

20 తులముల డబ్బీ రు. 2-0-0

## రోజాపుష్ప లేహ్యము

మధురమయినది. మలబద్ధకమును ఖండించుటలో అమోఘమైనది. అజీర్ణము, గర్భవాయువు, మూలవ్యాధి, మొదలగు వాటిని హరించి కొలవిరేచనమును చక్కగా కలిగించును.

15 తు॥ డబ్బీ రు. 1-0-0 వి. పి. చార్జి ప్రత్యేకము.

అన్ని ఔషధముల క్యాట్లాగు ఉచితం.

పి. సి. ఎ. అండు కంపెనీ,

ఆయుర్వేదసమాజం-పెరిదేపి, నెల్లూరుజిల్లా.